మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

రాఘవాపూర్ కెజిబివి విద్యార్థి మృతి సంఘటనలో

స్పెషల్ ఆఫీసర్, ఎఎన్ఎం, ఇద్దరు టీచర్ల తొలగింపు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి విద్యార్థి లాస్య మృతి చెందిన సంఘటనలో నలుగురు ఉద్యోగులను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి రమేష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన లాస్య రాఘవాపూర్ కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. ఈ క్రమంలో గత నెల 29న లాస్య మృతి చెందిన విషయం తెలిసిందే!. లాస్యకు సకాలంలో వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం వహించినట్లు విచారణలో తెలడంతో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హేమలత, ఎఎన్ఎం కవిత, ఇద్దరు టీచర్ల స్వప్న,మంజుల కాంట్రాక్టులో సేవలు అందిస్తున్న వారిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు ఇసుక నిల్వలు వేలం

చౌటకూర్ నవంబరు 4 ప్రభాతవార్త :

చౌటకూర్ మండలంలోని శివంపేట, సరాఫ్ పల్లి గ్రామ శివారుల్లో అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుకను ఈ నెల 5వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సూరేపల్లి అనుదీప్ తెలిపారు. ఆయా గ్రామాల శివారు ప్రాంతాల గుండా ప్రవహిస్తున్న మంజీర నదిలో నుండి కొందరు అక్రమార్కులు ఇసుకను తరలించి నది తీర ప్రాంతంలో నిల్వ చేశారు.

గత అక్టోబరు 6వ తేదీన అక్రమ ఇసుక నిల్వలపై దాడులు చేసిన రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక నిల్వలను శివంపేటలో మధ్యాహ్నం 3 గంటలకు, సరాఫ్పల్లిలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తామని తహసీల్దార్ అనుదీప్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ.ఐదు వేలు తహసీలాల్ చౌటకూర్ పేరున డీడీ తీసి అం దజేయాలని సూచించారు. వేలం పాటలో ఇసుక నిల్వలను పొందిన వారు సొమ్మును అదే రోజున డీడీ రూపంలో చెల్లించాలని సూచించారు.

మంత్రి పొన్నంను కలిసి వినతిపత్రం అందించిన సర్పంచ్ ఈశ్వర్

వార్త ప్రభావం

మంత్రి హామీతో అర్హులందరికీ న్యాయం

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సర్పంచ్ వివరణ

హుస్నాబాద్ రూరల్/ అక్కన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త

అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వ్యవహారంలో నెలకొన్న రాజకీయ వివాదంపై బుధవారం 'వార్త'లో పేదల ఇళ్లపై రాజకీయ పంచాయితీ శీర్షికతో ప్రచురితమైన వార్త స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ వార్తకు సర్పంచ్ బొడ్డు ఈశ్వర్ స్పందిస్తూ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారమే, పార దర్శకంగా సాగుతోందని స్పష్టం చేశారు. గ్రామంలో ఇళ్ల కేటాయింపుపై ఎలాంటి వివాదాలు, గొడవలు జరగలేదని,కొందరు అనవసరంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గ్రామానికి ప్రాథమికంగా మంజూరైన 11 ఇళ్లతోపాటు, అత్యంత నిరుపేదలైన మరో ముగ్గురు అర్హులకు కూడా ఇళ్ల మంజూరు చేయాలని తాను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లానని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ఆ 11 మందితో పాటు సర్పంచ్ ప్రతిపాదించిన ముగ్గురు నిరుపేదలకు కూడా తప్పకుండా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. పేదల సంక్షేమం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఉన్న చిత్తశుద్ధిపై తనకు పూర్తి నమ్మకం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇళ్ల విచారణ నిమిత్తం గ్రామానికి వచ్చిన అధికారులకు గ్రామస్తులు, లబ్ధిదారులు పూర్తి స్థాయిలో సహకరించారని, అక్కడ ఎలాంటి వాగ్వాదాలు చోటుచేసుకోలేదని స్పష్టం చేశారు. ఇటీవల వర్షాకాలంలో ఇళ్ల కూలిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకే ప్రాధాన్యతనిచ్చి ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం పేదలందరికీ అండగా ఉంటుందని వివరించారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్

మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన నవీన్‌మిట్టల్

కొండపాక, నవంబరు 4, ప్రభాతవార్త : తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతి అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలపరిధి మంగోల్ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లో ఫిల్టర్ హౌజ్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్ల క్లియర్‌వాటర్ రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అయన మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా వివిధ గ్రామాలకు జరుగుతున్న తాగునీటి సరఫరా, నీటి నిల్వ సామర్థ్యం, పంపింగ్ వ్యవస్థ, పైప్‌లైన్ల పనితీరు, గ్రిడ్ నిర్వహణ తదితర అంశా లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రతిరోజు సరిపడా పరిశుభ్రమైన తాగునీరు నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిషన్ భగీరథ నిర్వహణలో అధికారులు నిరంతరం పర్య వేక్షణ చేపట్టాలని, సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించా లని అయన అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్యాద పూర్వకంగా అయనను కలిసి మొక్కను అందించారు. అంతకు ముందు తిప్పారం గ్రామం శివారులోని మల్లన్న సాగర్ రా వాటర్ పంప్ హౌజ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అయన వెంట మిషన్ భగీరథ ఈఎన్‌సి కృష్ణారెడ్డి, సిఈరామచంద్ర, ఎస్ఈలు వెంకట్‌రెడ్డి, రాజయ్య, సంబంధిత శాఖాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు,కిట్లు అందజేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన 'సీపీ కనెక్ట్' కార్య క్రమంలో భాగంగా సీపీ కార్యాలయంలో బుధవారం సీపీ రష్మీ పెరుమాళ్ ప్రతిభ కనబరిచిన 14 మంది పోలీసు సిబ్బందిని ప్రశంసా పత్రాలు, ప్రత్యేక కిట్లను అందజేసి అభినందించారు. అలాగే మర్కుక్ పోలీసుస్టేషన్ పరిధిలో ఒక దొంగను పట్టుకోవడంలో సహకరించిన ముగ్గురు వ్యక్తులను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కారించారు. నెల రోజులుగా విధి నిర్వహణలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది సేవలను కొనియాడారు.

ప్రశంసా పత్రాలు,ప్రత్యేక కిట్లు అందుకున్న పోలీసులు వీరే...

అంజనేయులు(షీటీమ్), డి.స్వామి, జి.వికాస్‌రెడ్డి(రాయపోల్), సిహెచ్. పృథ్వీ(బెజ్జంకి), పంగ కళ్యాణ్(త్రీటౌన్), ఎస్.రవి(సిద్దిపేట రూరల్), డి. శ్రీనివాస్‌రెడ్డి(కోర్టు లైజనింగ్), వీరేశం(కోహెడ), ప్రదీప్ (కోర్టు కానిస్టేబుల్ దుబ్బాక), అమరేందర్(కోర్టు కానిస్టేబుల్ మిరుదొడ్డి), కిష్టయ్య(కోర్టు కాని స్టేబుల్ చిన్నకోడూరు), భూమలింగం, రాజు(వన్‌టౌన్), తిరుపతి(చిన్న కోడూరు) సీపీ ప్రశంసా పత్రాలు,ప్రత్యేక కిట్లను అందుకున్నారు. అలాగే కటకం కరుణాకర్, చెక్కల నాగరాజు,మ్యాకల శ్రీనివాస్‌లు దొంగను పట్టుకోవడంలో సహకరించడంతో వారిని శాలువాలతో సీపీ ఘనంగా సత్కారించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశల్కార్, అడిషనల్ డీసీపీ ఏఆర్ సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న సీపీ

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

జగదేవ్‌పూర్, నవంబరు 4, ప్రభాతవార్త

భూ భారతి రీసర్వే వల్ల రైతులు ఎదుర్కుంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండలం గోపాల్‌పూర్ గ్రామంలో చేపట్టిన భూ భారతి రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి అందులో భాగంగానే భూముల రీసర్వే జరుగుతుందని వెల్లడించారు.

వందేళ్ల తర్వాత భూముల రీసర్వే

గతంలో భూములను దాదాపు వంద సంవత్సరాల క్రితం సర్వే చేశారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సర్వేలు జరగలేదని, దీనివల్ల ఎంతోమంది రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వందేళ్ల తర్వాత భూముల రీసర్వే ప్రక్రియ చేపట్టిందని అన్నారు. మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో దాదాపు 399 ఎకరాలు భూమి గ్రామ సరిహద్దు, ప్రభుత్వ స్థలాలు, ఆబాది, చెరువులు, కుంటలు, నక్ష బాటలు రీసర్వే చేశాకే పట్టా భూములు సర్వే

గోపాల్‌పూర్‌లో భూ రీసర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

చేయాలని సర్వేయర్లను ఆదేశించారు. పట్టా భూములు సర్వే చేసే రెండు రోజుల ముందు రైతులకు సర్వే చేస్తున్నట్లు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, సర్వే జరుగుతున్న సమయంలో భూ యజమానులు, రైతులు అక్కడే ఉండాలని, అధికారులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుల సందేహాలను నివృత్తిచేసి సర్వే పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఒకే భూ యజమానికి ఒకే చోట పలు సర్వే నెంబర్లు కలిగి ఉన్నట్లయితే వారికి భూభారతి చట్టంలో ఆ యజమానికి ఒకే సర్వే నెంబర్ కేటాయించడం జరుగుతుందని అన్నారు. రైతులు, భూ యజమానులు అందరూ సర్వేకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి

చిలిపిచేడ్, నవంబరు 4, ప్రభాతవార్త : మండల కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇందులో రూ.41 లక్షలతో నిర్మించిన ఎమ్మార్సీ భవనం, రూ.12 లక్షలతో సైన్స్ ల్యాబ్, రూ.9 లక్షలతో భవిత భవనం, రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, రూ.10 లక్షలతో కాంపౌండ్ వాల్, రూ.4 లక్షలతో కిచెన్ షెడ్, రూ.4 లక్షలతో మూత్రశాలల నిర్మాణపనులు ఉన్నాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ చొరవతోనే కొత్త మండలాలు ఏర్పాటయ్యాయని, వాటిలో చిలిపిచేడ్ మండలం ఒకటని తెలిపారు. కేసీఆర్ హయాంలోనే మండల కేంద్రంలో కోటి రూపాయల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి పథకాల అమలులో ప్రభుత్వం నిరక్ష్యం చేస్తోందని ఆరోపించారు.నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 60 నుంచి 70 మంది రైతులు మృతి చెంది నప్పటికీ వారి కుటుంబాలకు రైతుబీమా అంద లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మ ణ్, నాయకులు ధర్మారెడ్డి, సంగాగౌడ్, ఎంసీ విట్టల్, దుర్గారెడ్డి, షఫీ, నదరి విట్టల్, రాకేష్, యాదగిరి, వీరాస్వామి, పోచయ్య, గోపాల్ రెడ్డి,

భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

హన్మంతు, సర్పంచులు స్రవంతి రాందాస్ గౌడ్, రాములు, జుల అనిల్ కుమార్, బలవంత్ రెడ్డి, కున్యా, దర్యా తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం

చిలిపిచేడ్, నవంబరు 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సా పూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం వెకా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ నున్న ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. హత్నూర మండలంలోని వెకా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం జగ్గంపేట విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా రూ. 20 లక్షలు కేటాయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వెకా కంపెనీ ఏజీఎం ప్రొడక్షన్ రఘు,ఏజీఎం మెయింటెనెన్స్ రాంబాబు, హెచ్ఆర్ సత్యం, గ్రామ సర్పంచ్ స్రవంతి రామ్‌దాస్‌గౌడ్, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్, పంచా యతీ కార్యదర్శి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ, ఏఈ, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి ఎ జాబితాలోకి ఇతర కులాల చేర్చొద్దు

చౌటకూర్, నవంబరు 4, ప్రభాతవార్త : బీసీ ఏ జాబితాలో ఇతర కులా లను చేర్చే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని నాయీ బ్రాహ్మణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చౌటకూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయీ బ్రాహ్మణులు తహసీల్దార్ సూరేపల్లి అనుదీప్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. బీసీ ఏ కులవృతి దారులు ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. తమ కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొం టున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ ఏ జాబితాలో ఇతర కులాలను చేర్చడం వల్ల తమకు లభిస్తున్న హక్కులు, సంక్షేమ ఫలాలు, అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఏ వర్గాల ప్రయోజనాలను కాపాడాలని, వారి హక్కులకు భంగం కలగకుం డా చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ ఏ జాబితాలో ఇతర కులాల చేర్చడంపై పునరాలోచించి బీసీ ఏ వర్గాలను అభి వృద్ధి చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, మండల అధ్యక్షుడు



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయీ బ్రాహ్మణ నాయకులు

బోనొల్ల గంగారం, నాయకులు మంగలి చెన్నయ్య, బాలరాజ్, మహేశ్, ప్రశాంత్, హరీశ్, సత్యనారాయణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త

అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడను కరువు మండలాలుగా ప్రకటించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

దెబ్బతిన్న పత్తి, వరి పంటలను పరిశీలిస్తున్న మంద పవన్

కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతు లకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్రవ్యాప్తం గా చేపట్టిన కరువు యాత్రలో భాగంగా హుస్నా బాద్ మండలంలోని పోట్లపల్లి, నాగారం, మహ్మదా పూర్ గ్రామాల్లో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, సాగు ఖర్చులు, దిగుబడుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంద పవన్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులతో పత్తి, వరి పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతు లకు ఆశించిన దిగుబడులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని అన్నారు.పెరిగిన సాగు ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ప్రతి బాధిత రైతుకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని, వ్యవసాయ రుణాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలను తక్షణమే కరువు మండలాలు గా ప్రకటించి రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందని మంద పవన్ తెలిపారు. రైతుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన మంత్రికి పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం వెంటనే స్పందించి కరువు మండలాల ప్రక టనతోపాటు బాధిత రైతులకు నష్టపరిహారం అం దించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగేవరకు సీపీఐ పోరాటాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, వనేశ్, జేరిపోతుల జనార్దన్, జిల్లా నాయ కులు కృష్ణ, మాడిశెట్టి శ్రీధర్, కొమురయ్య, సంజీవ రెడ్డి, బాలయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆత్మారాములును సత్కారిస్తున్న రష్మీపెరుమాళ్

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సన్మానం

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:

ఈ ఏడు 16 వివిధ కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యేలా ప్రతిభ కనబరిచిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మారాములును బుధ వారం సీపీ కార్యాలయంలో సీపీ రష్మీపెరుమాళ్ శాలువా, మెమెంటో తో సత్కరించారు. 13 కేసులలో నిందితులకు 20 ఏళ్ల అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ విజయవంతంగా వాదనలు వినిపించగా కోర్టు విచారణ సమయంలో పక్కా ఆధారాలు సమర్పించి సమర్థవంతమైన వాదనలు వినిపించి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో ఆత్మారాములు చూపిన చొరవ,నిబద్ధతను సీపీ ప్రత్యేకంగా కొనియాడారు. బాధితులకు తర్వగా న్యాయం చేకూర్చడంలో ప్రాసిక్యూటర్ పాత్ర అత్యంత కీలకమైందన్నారు.

అప్పుల బాధతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మహత్య

కొండాపూర్, నవంబరు 4 ప్రభాతవార్త: అప్పుల బాధను తట్టుకోలేక ఒక యువ ఉపాధ్యాయుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండా పూర్ మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కోహీర్ మండలం పీచరేగడి గ్రామానికి చెందిన మంగలి వీరేశం(33), తండ్రి రామచందర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మరుపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ, కొండాపూర్ మండలం మల్కాపూర్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో అద్దె నివాసంలో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. క్రెడిట్ కార్డుల ద్వారా చేసిన అప్పుల భారం పెరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన వీరేశం బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలసమయంలో నివాసంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ సోమేశ్వర్ తెలిపారు. మృతుడికి భార్య ఉపాధ్యాయురాలు కాగా, ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబానికి ఆధారంగా ఉపాధ్యాయుడు మృతి చెందడంతో కుటుంబం లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి రామచందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చౌటకూర్, నవంబరు 4, ప్రభాతవార్త : చౌటకూర్ మండలం శివం పేట గ్రామశివారులో సంగారెడ్డినాందేడ్, ఆకోలా 161 జాతీయరహదారి పై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెం దారు. పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన అక్కాని పల్లి శ్రీనివాస్ మోటారు బైక్(48) ఏపీ 23 ఏకే 0944)పై సంగారెడ్డిలో ఆసుపత్రికి వెళ్లాడు. రాత్రి బైక్ పై స్వగ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ సంఘటనలో శ్రీనివాస్ తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సం గారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పుల్కల్ ఎస్ఐ నల్ల విశ్వజన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

జహీరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన మండలంలోని ఆనేగుంట పంచా యతీ పరిధిలోని ఒంటెలగడ్డ తండాలో బుధవారం జరిగింది. రూరల్ ఎస్సై రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... విద్యుత్‌శాఖలో అసిస్టెంట్ లైన్ మెన్‌గా పనిచేస్తున్న హరీష్(30) ఒంటెలగడ్డ తండాలో విద్యుత్ షాక్ వస్తున్న స్థంభం దగ్గరకు వెళ్లి పనిచేస్తుండగా తెలియకుండా సపోర్ట్ వైర్ ను పట్టుకున్నాడు. దీంతో అతడి షాక్ తగిలి భవనంపై నుండి కిందపడి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై రాజేందర్‌రెడ్డి, విద్య శాఖ డీఈ శ్రీనివాస్, ఏడి నాగరాజ్ ఏతో ముఖీం సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి పోస్టుమా ర్టం నిర్వహించేందుకు మృతదేహాన్ని జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతిచెందిన హరీష్ స్వగ్రామం నెల్కల్, మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. హరీష్ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని డిఈ శ్రీనివాస్ ఏడి నాగరాజు తెలిపారు. ఆసుపత్రి వద్ద వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ శాఖపరంగా మృతిని భార్యకు ఉద్యోగంతో పాటు ఆయనకు రావలసిన అన్ని బెనిఫిట్స్‌ను అందజేస్తామని వారు తెలిపారు. ఏఎల్ఎం హరీష్ మృతి చెందిన వార్త తెలుసుకొని తోటి విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆసుపత్రికి చేరుకొని తీవ్ర విచారణ వ్యక్తం చేశారు.

పట్టపగలే మహిళ మెడలో నుంచి గొలుసు చోరీకి యత్నం

సదాశివపేట నవంబరు 4 ప్రభాతవార్త: పట్టణంలో బుధవారం 26వ వార్డు చంద్రప్ప హోటల్ ఎదురుగా వీధిలో ఒక మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా బైక్‌పై వచ్చిన అగంతకుడు ఆమెను వెంబడించి ఆమె మెడ లోని బంగారు గొలుసును లాగేందుకు ప్రయత్నించాడు. మహిళ వెంటనే అప్రమత్తమై గొలుసును పట్టుకుని గట్టిగా అరవడంతో దుండగుడు బైక్ పై పరారయ్యాడు. ఈ విషయం మహిళా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుడిని గుర్తించే పనిలో ఉన్నామని సదాశివపేట సిఐ ఫోన్ ద్వారా తెలిపారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో రూ.16.32 లక్షల టోకరా నిందితుడి అరెస్ట్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :

ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ వ్యక్తిని రూ.16.32 లక్షలు మోసం చేసిన సైబర్ నేరగాడిని సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో చెన్నైలోని పట్టాభి రామ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్(28)ను నవంబరు 3న అరెస్టుచేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధి తుడిని గుర్తుతెలియని వ్యక్తులు ఒక వాట్సాప్ గ్రూపులో చేర్చి, ప్రముఖ పెట్టుబడి సంస్థ ప్రతినిధులమ

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ విజయా రెడ్డి

జూబ్లీహిల్స్, నవంబరు 4, ప్రభాతవార్త:
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయారెడ్డి అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని లక్డీకాపూల్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో మాట్లాడి మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. రఘువీర్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

జలమండలిలో సుధీర్ఘ సేవలు...

పదవి విమరణ పొందిన జలమండలి సిబ్బందికి ఘన సన్మానం..

అఫ్జల్‌గంజ్,నవంబర్ 4ప్రభాతవార్త:
ప్రజలకు సుదీర్ఘ కాలం పాటు విశేష సేవలందించిన పదవి విమరణపొందిన జలమండలి సిబ్బందికి అఫ్జల్‌గంజ్ జలమండలి సెక్షన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.రెడ్‌హిల్స్ జలమండలి జనరల్ మేనేజర్ జలీల్ అల్తాఫ్‌హుస్సేన్ మాట్లాడుతూ సాంకేతిక లేని రోజుల్లో సైకిళ్లపై,కాలినడక వెళ్లి వాల్స్‌ద్వారా ప్రజలకు మంచినీరు సకాలంలో అందించిన బాబయ్య, లక్ష్మయ్యలను నేటి తరం జలమండలి సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పదవి విమరణ పొందిన వారిని శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో అఫ్జల్‌గంజ్ జలమండలి మేనేజర్ కులశేఖర్,మహ్మద్ ఇమ్రాన్,రిటైర్డ్ జలమండలి ఇంజనీర్లు జగదీశ్వర్,రమేష్,వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ,సిబ్బంది పాల్గొన్నారు.

బోరబండ అభివృద్ధికి సహకరించాలి : బాబా ఫసియుద్దీన్

మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేటర్ మాజీ ఉప మేయర్ బాబా ఫసియుద్దీన్.

యూసుఫ్‌గూడ, నవంబర్ 04, ప్రభాతవార్త :
బోరబండ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలని గ్రేటర్ మాజీ ఉప మేయర్ బాబా ఫసియుద్దీన్ బుధవారం మంత్రి వెంకట స్వామికి విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సమక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, ఎజాజ్‌బేగ్, వలి తదితరులు పాల్గొన్నారు.

గాయిత్రినగర్ కనెక్టివ్ రోడ్డును పరిశీలించిన హైడ్రా అధికారులు

నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ నబీహా గౌసుద్దీన్, హైడ్రా అధికారులు.

యూసుఫ్‌గూడ, నవంబర్ 4, ప్రభాతవార్త :
గాయిత్రినగర్ కాలనీ నుంచి అయ్యప్ప సొసైటీకి వెళ్లే అనుసందానం రహదారి పనులను బుధవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, హైడ్రా అధికారులు పరిశీలించారు. అందుకుగాను రోడ్డు మార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. చెరువును సుందరీకరిస్తున్న పనుల్లో భాగంగా రహదారి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కాలనీ వాసులు అధికారులను కోరారు. ఈ రహదారి ఏర్పాటు చేయటం వల్ల కాలనీ వాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సాఫీగా వెళ్లే విధంగా ఉంటుందని దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల కృష్ణారావు, నాగుల సత్యం, శ్రీలత, నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ఇన్స్పెక్టర్ వినాయకరావు, కాంట్రాక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటి సిఎం భట్టిని కలిసిన పవర్ ఎంప్లాయిస్ జెఏసి

విద్యుత్ ఉద్యోగులకు డిఏ మంజూరు చేయడం పట్ల హర్షం

డిప్యూటీసిఎంభట్టితో జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ శ్రీధర్, వెంకటేశ్వర్లు, వజీర్, సదానందం తదితరులు

హైదరాబాద్, నవంబర్ 4,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులకు 2.543శాతం డిఏ మంజూరు చేయడం పట్ల తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు గురువారం అసోసియేషన్ కన్వీనర్ రత్నాకర్‌రావు, సెక్రటరీ జరల్ శ్రీధర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొక్కే అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ సంస్థల్లో నెలకొన్న పలు సమస్యలపై మంత్రితో చర్చించారు. విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో భాగంగా పిఆర్‌సి-2026 వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ం సంస్థల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులు, ఆర్టిజన్లు సమిష్టి కృషితో నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించడం అభినందనీయమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతులకు, గృహ వినియోగదారులకు, పారిశ్రామిక సంస్థలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సేవలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో 1104 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ వజీర్, సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రక్త భాగాల నాణ్యతా ప్రమాణాలపై నిమ్స్‌లో సిఎంఈ, వర్క్‌షాప్

జూబ్లీహిల్స్, నవంబరు 4, ప్రభాతవార్త: రక్త భాగాల నాణ్యతా ప్రమాణాలపై నిమ్స్‌లో సీఏంఈ, వర్క్‌షాప్ రక్త మార్పిడి సేవల్లో నాణ్యతా ప్రమాణాలను బలోపేతం చేయడంతో పాటు, రోగులకు మరింత సురక్షితమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నిమ్స్‌లో సీఏంఈ, వర్క్‌షాప్ నిర్వహించారు. నిమ్స్ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హీమటాలజీ అండ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ (ఐహెచ్‌బీటీ) ఆధ్వర్యంలో బుధవారం ‘సమగ్ర రక్త గడ్డకట్టే ప్రక్రియ పరిశీలన ద్వారా రక్త భాగాల నాణ్యతా ప్రమాణాల బలోపేతం అనే అంశంపై ఈ కార్యక్రమం జరిగింది. నిమ్స్ కార్యనిర్వాహక రిజిస్ట్రార్ డాక్టర్ పరం జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐహెచ్‌బీటీ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ కె. మహేశ్ కుమార్ స్వాగతం పలుకుతూ రక్త మార్పిడి వైద్యంలో నిరంతర వైద్య విద్య, శాస్త్రీయ చర్చలు, నిపుణుల మధ్య పరస్పర సహకారం ప్రాధాన్యతను వివరించారు. ఐసీఎంఆర్-డీహెచ్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ గీతాంజలి సాగీనా తొలి ఉపన్యాసం చేశారు. న్యూఢిల్లీకి చెందిన రక్త మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ సంగీతా పాఠక్, డాక్టర్ అసీమ్ తివారీ, మైసూరుకు చెందిన డాక్టర్ పల్లవి ప్రకాశ్ ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. రక్తంలోని వివిధ భాగాల తయారీ, పరీక్షలు, నాణ్యతా నియంత్రణ, రక్తం గడ్డకట్టే ప్రక్రియను సమగ్రంగా పరిశీలించే విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. వివిధ ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు చెందిన నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి నిమ్స్ ఐహెచ్‌బీటీ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ వి. సుధీర్ కుమార్ అధ్యక్షత వహించగా, డాక్టర్ కె. మహేశ్ కుమార్ కార్యదర్శిగా వ్యవహరించారు. సింధు, యశోద, ఏఐజీ, ఈఎస్ఐ, నారాయణ వైద్య కళాశాలలు, ఎయిమ్స్ బీబీనగర్ తదితర సంస్థలకు చెందిన వైద్య నిపుణులు, అధ్యాపకులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి మొత్తం 196 మంది ప్రతినిధులు నమోదు చేసుకోగా, వారిలో 65 మంది ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్త భాగాల నాణ్యత, భద్రతను మెరుగుపరచడంతో పాటు శాస్త్రీయ ఆధారాలతో కూడిన రక్త మార్పిడి విధానాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

వైవిధ్యభరిత అద్భుత పద గేయకర్త రామజోగయ్య శాస్త్రి : సుద్దాల అశోక్ తేజ

చిక్కడపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త): సందర్భోచిత పాటలను వైవిధ్యభరితంగా, అద్భుతంగా రాయగలిగే శక్తి ఉన్నవారిలో విఖ్యాత భావకవి దేవులపల్లి కృష్ణకి సమానం ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి అని ప్రముఖ గేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ కొనియాడారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై వంశీ ఆర్ట్స్ థియేటర్స్, లేని రచయిత్రుల వేదికల ఉమ్మడి నిర్వహణలో విఖ్యాత భావకవి దేవులపల్లి కృష్ణ శాస్త్రి జయంతి వేడుకలు డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో జరిగాయి. ఈ సందర్భంగా రామజోగయ్య శాస్త్రికి ప్రతిష్ఠాత్మక దేవులపల్లి కృష్ణ శాస్త్రి పురస్కారాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న సుద్దాల అశోక్ తేజ తనతో పాటు సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ తో కలసి రామ జోగయ్య శాస్త్రి కి బహుకరించి మాట్లాడారు. సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ దేవులపల్లి కృష్ణ శాస్త్రి రాసిన గీతాలు మల్లెల గుబాళింపు లాంటివని

అశోక్ తేజ అభివర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ దేవులపల్లి కృష్ణ శాస్త్రి కవిత్వ వైభవాన్ని ఆవిష్కరించారు. రామజోగయ్య శాస్త్రి తన గురువు సిరివెన్నెల సీతారామకి నిజమైన వారసుడని అభినందించారు.ఈ కార్యక్రమానికి సుంకరపల్లి శైలజ నిర్వహణ బాధ్యతలు వహించారు. ఈ వేడుకలో పలువురు సాహితీవేత్తలు, కళాకారులు, లేని రచయిత్రుల వేదిక ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ విద్య

-ఫ్రీ గురుకుల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్

హైదరాబాద్, నవంబరు 4,ప్రభాతవార్త:
ఫ్రీగురుకుల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఉచిత డిజిటల్ విద్యా సేవను ప్రారంభించింది. మ్యాథ్స్, సైన్స్ సంబంధిత అంశాల్లో అదనపు విద్యా సహాయాన్ని వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా అందిస్తోంది.ఈ సేవ కోసం దాదాపు 15 మంది ఉపాధ్యాయుల సహకారంతో సుమారు మూడు సంవత్సరాల పాటు విద్యా వీడియోలను పరిశీలించి, ఎంపిక చేసి, క్రమబద్ధీకరించారు. విద్యార్థులు తమ తరగతి, సబ్జెక్టు, చాప్టర్, టాపిక్ ఆధారంగా అవసరమైన పాఠాలను సులభంగా చూడగలిగేలా ఏర్పాటు చేశారు.కష్టమైన టాపిక్ ను సులభంగా అర్థం చేసుకోవడానికి యానిమేషన్, విజువల్ వీడియోలు అందుబాటులో ఉన్నాయి. ఒకే అంశాన్ని వేర్వేరు ఉపాధ్యాయులు వివరించిన వీడియోలను చూడవచ్చు. అర్థం కాని పాఠాలను మళ్లీ మళ్లీ చూసి రివిజన్ చేసుకోవచ్చు. సబ్జెక్టుకు సంబంధించిన సందేహాలకు సహాయంగా ఏఐ చాట్ సదుపాయం కూడా ఉంది. విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో ఈ సేవను ఉపయోగించుకోవచ్చు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రైవేట్ ట్యూషన్ అదనపు స్టడీ మెటీరియల్ అందుబాటులో లేని కుటుంబాలకు ఈ సేవ ఉపయోగపడాలనేది ఫౌండేషన్ లక్ష్యమని వ్యవస్థాపకులు కె.రాజారమేష్ రెడ్డి తెలిపారు. ఇది పాఠశాల విద్యకు ప్రత్యామ్నాయం కాదని తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఇంటి వద్ద మరింత బాగా అర్థం చేసుకోవడానికి, పరీక్షలకు సిద్ధమవడానికి తోడ్పడే అదనపు విద్యా వనరు మాత్రమేనని ఈ విద్యా సేవ విద్యార్థులకు పూర్తిగా ఉచితమని తెలిపారు.

విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల భారం మోపడం దారుణం : నల్లెల్ల కిషోర్

సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

ముషీరాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:
విద్యుత్ వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల భారం మోపడం దారుణమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ నల్లెల్ల కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులపై మరోసారి భారీ భారం మోపేందుకు రంగం సిద్ధమయిందని, గత రెండు సంవత్సరాల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ కొనుగోళ్లు, ఆదాయ వ్యత్యాసాల సర్దుబాటు పేరుతో విద్యుత్ నియంత్రణ మండలి ట్రూ అప్ ఛార్జీల వసూళ్లకు ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రభుత్వ ఆసమర్థ ఆర్థిక నిర్వహణ కారణంగా దాదాపు 29 నెలల పాటు సామాన్యులపై విద్యుత్ వాత పడబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థల వైఫల్యాలు, ఆర్థిక లోపాలను ప్రజలపై రుద్దే ఈ ట్రూ అప్ విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పి.బాలరాజ్‌గౌడ్, శ్యాంసుందర్, తడక వినోద్, భానుప్రకాష్, కరణం కరణ్, భవాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 4, ప్రభాతవార్త
తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దామోదర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో వారు పార్టీలో చేరగా, కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు అభివృద్ధి కంటే ఇబ్బందులే ఎక్కువగా ఎదురవుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

26 కిలోలకు 25 కిలోల బరువు మాత్రమే..

కార్వాన్,నవంబర్ 4(ప్రభాతవార్త) గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధనశ్రీ రైస్ ట్రేడర్స్‌లో గుడిమల్కాపూర్ పోలీసులతో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. తనిఖీలో సదరు వ్యాపారి 25 కేజీల బియ్యం బస్తాలను 26 కేజీలుగా తప్పుగా చూపించి వినియోగదారులను మోసం చేస్తున్నట్టు గుర్తించామని,తప్పుడు తూనికలు గల బియ్యం స్టాక్ సీజ్ చేసినట్టుగా గుడిమల్కాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సి.హెఫ్ రామయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు.26 కిలోలని లేబుల్ వేసిన బియ్యం బస్తాలను తనిఖీ చేయగా,అందులో కేవలం 25 కిలోల బరువు మాత్రమే ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ప్రతి బస్తాలో సుమారు ఒక కిలో వరకు తూకంలో మోసం జరుగుతున్నట్లు తేలింది.అధికారులు అక్కడ ఉన్న సుమారు 60 బియ్యం బస్తాలను సీజ్ చేశారు.ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.తూనికల మోసాలకు పాల్పడినందుకు మరియు లైసెన్స్ లేనందున,సంబంధిత షాపు యజమానిని మరియు సీజ్ చేసిన బియ్యాన్ని గుడిమల్కాపూర్ పోలీసులకు అప్పగించారు.చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయని గుడిమల్కాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సి.హెఫ్ రామయ్య,ఎస్సై చకపర్థిలు పేర్కొన్నారు.

మహిళల భద్రత,సమానత్వంపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ రాంబాబు

చార్మినార్ నవంబరు 4 ప్రభాతవార్త :
విద్యాలయాలు,పని చేస్తున్న ప్రదేశాలలలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న లింగ,వివక్ష,వేధింపులు అసమాన అవకాశాలపై ప్రభుత్వసిటీ కళాశాలలో అవగాహన పెంపొందించడంతో పాటు వారి హక్కులు భద్రతపై చైతన్యం కల్పించేందుకు బుధవారం స్టాండ్ విత్ హర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణప్రభుత్వ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.రాంబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు,మహిళలు పని చేసే ప్రదేశాలలో ఎదుర్కొనే వివక్ష,వేధింపులు,అసమాన అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ప్రతీ మహిళ తన హక్కులగురించి తప్పకుండ తెలుసుకోవాలని,మహిళ రక్షణ కోసం పోలీస్ శాఖ,భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు గురించి ఆయన వివరించారు.సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శాంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చార్మినార్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రామేశ్వర్ రెడ్డి,బి. ప్రవీణ్ కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్ వై. వాసుదేవ్ రెడ్డి,మీర్‌చౌక్ భరోసా కేంద్రం ప్రతినిధులతో పాటు కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు..

కొంపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త
ప్రగతి నగర్‌లో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ ఘటనలో ఇద్దరు నిర్వాహకులతో పాటు ఒక బాధిత మహిళ, ఒక విటుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో జూడియో షాపింగ్ మాల్ వెనుక ఉన్న ప్రకాష్ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్ 207లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బుధవారం రాత్రి ఏహెచ్‌టీయూ, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా సదరు ఫ్లాట్‌పై తనిఖీలు చేపట్టారు.ఈ దాడుల్లో విజయవాడకు చెందిన తూము కిరణ్, ఆయన భార్య దుర్గాభవానితో పాటు ఒక బాధిత మహిళ, ఒక విటుడిని అదుపులోకి తీసుకు న్నారు. వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితులపై పీటా చట్టం కింద కేసు నమోదు చేశారు.

గ్రంథ ఆవిష్కరణలు, శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు ఉచితం

-గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దనమూర్తి వెల్లడి

చిక్కడపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త : చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో ఇకపై గ్రంథ ఆవిష్కరణలు, సాహితీ సమావేశాలు, శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని పాలక మండలి సంచలన తీర్మానం చేసినట్లు గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తెలిపారు. బుధవారం గానసభలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో వివిధ సంస్థల ద్వారా నిర్వహించే సాహితీ, శాస్త్రీయ సంగీత కార్యక్రమాలకు వేదికలను ఉచితంగా కేటాయించేవారమని, ఇకపై ఈ కార్యక్రమాలను గానసభ స్వయంగా నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రదర్శనలు, సమావేశాలకు అయ్యే ఖర్చులు, బ్యానర్లు, ప్రచారం వంటి వ్యయాన్ని కూడా గానసభయే స్వయంగా భరిస్తుందని వివరించారు. రచయితలు తాము ఆహ్వానించాలనుకునే అతిథులను స్వయంగా ఎంచుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు జనార్దనమూర్తి తెలిపారు. రచయితలు ఎంచుకున్న సమయానికి అందుబాటులో ఉన్న హాలును కేటాయిస్తామని స్పష్టం చేశారు. కళాకారులు, రచయితలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు త్యాగరాయ గానసభ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

గానసభ పాలకమండలి తీసుకున్న నిర్ణయాలను వెల్లడిస్తున్న అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దనమూర్తి

గానసభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు స్మృతికి నివాళిగా ఈ ఉచిత కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఆయన పేరిట పేదవారి కోసం ఉచిత కళ్యాణ వేదికలను అందించే పథకం ప్రారంభించామని, గత మూడేళ్లుగా ఆ పథకం విజయవంతంగా అమలువుతోందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సమావేశంలో గానసభ ప్రధానకార్యదర్శి కళా శారద దీక్షితులు,కళా రామచంద్ర మూర్తి, కళా మహా లక్ష్మీ, ఎస్వీ శ్రీనివాస్, కళా పద్మజ నీలిమ, తాళ్లపల్లి చక్రపాణి, భమిడి ఉష, కళా లలిత,గుండవారపు గీతా దేవి,బండి శ్రీనివాస్,బండి నాగ జ్యోతి, సి హెచ్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో పౌరాణిక, పద్య, సాంఘిక నాటకోత్సవాలు

చిక్కడపల్లి నవంబర్ 4 (ప్రభాతవార్త): తెలుగు నాటక రంగానికి నిలయమైన కిన్నెర ఆర్ట్ థియేటర్స్ 49వ వార్షికోత్సవ నాటకోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురాం వివరించారు. ప్రతిరోజూ సాయంత్రం 6.00 గంటలకు అద్భుతమైన పౌరాణిక, పద్య మరియు సాంఘిక నాటకోత్సవాలను నిర్వహిస్తోంది. తెలుగు నాటక ప్రియులను అలరించడానికి వివిధ ప్రాంతాల నుండి ప్రసిద్ధ నాటక బృందాలు ఈ వేదికపై తమ కళా ప్రదర్శనలను ఇవ్వనున్నాయి. 14 న స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహం పంతులు రచించిన, డాక్టర్ విభానుపూడి సుబ్బరాజు వహించిన పాడుకా పట్టాభిషేకం" (పౌరాణిక నాటకం) ను సుమిత్ర యూత్ అసోసియేషన్ (ఖమ్మం) , 15 న శ్రీ సర్వేశ్వర నాట్య మండలి (హైదరాబాద్) వారిచే "శ్రీకృష్ణ రాయబారం" (పౌరాణిక పద్యనాటకం), 16 న సి.ఎస్.ఆర్ కళామందిరం (హైదరాబాద్) వారిచే "చింతామణి" (సాంఘిక పద్యనాటకం), 17 న జి.పి.ఎల్.మీడియా (హైదరాబాద్) వారిచే చిత్రాంగి" (చారిత్రక పద్యనాటకం), 18 న ఆప్లాడ్ క్రియేటివ్ థియేటర్స్ (హైదరాబాద్) వారిచే "శ్రీకాళ హస్తీశ్వర సాయుజ్యం, 19 న జయా ఆర్ట్ (హైదరాబాద్) వారిచే "డస్ట్ బిన్" (నాటిక). మూల కథ, డాక్టర్ మద్దాళి ఉషా గాయత్రి, నాటికీకరణదర్శకత్వం: డాక్టర్ శ్రీజ సాదినేని ప్రదర్శన ఉంటుందన్నారు. అదే రోజు రాత్రి ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల వరకు స్వర్ణసూర్య డ్రామా లవర్స్ (హైదరాబాద్) వారిచే స్త్రీ మాత్రే నమః" (నాటిక). మూల కథ ఉంటున్నదన్నారు. 20 న ఆదర్శ యువ భారతి (హైదరాబాద్) వారిచే ఆటబొమ్మ" (నాటిక) , అదే రోజు రాత్రి ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల వరకు కళాంజలి (హైదరాబాద్) వారిచే దిలకమ్మ చెప్పింది" (హాస్యనాటిక) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు నాటక కళను, సంస్కృతిని ప్రోత్సహించడానికి జరుగుతున్న ఈ ఉత్సవాలకు నాటక అభిమానులందరూ విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా రఘురాం కోరారు.

బాణాసంచా దుకాణదారులతో సమన్వయ సమావేశం

గోషామహల్,నవంబర్ 4ప్రభాతవార్త: దీపావళి పండుగను పురస్కరించుకుని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తాత్కాలిక, శాశ్వత బాణాసంచా దుకాణదారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.గొల్కొండజోన్ అదనపు డిసిపి కృష్ణగౌడ్ మాట్లాడుతూ తప్పనిసరిగా లైసెన్సింగ్ తాత్కాలిక,శాశ్వత బాణాసంచా విక్రేతలు ప్రతి ఒకరుస్టాళ్లను ఏర్పాటు చేయడానికి ముందు సంబంధిత ప్రభుత్వశాఖల నుండి ఖచ్చితంగా చెల్లుబాటు అయ్యే అనుమతి తీసుకోవాలన్నారు.గోషామహల్ ఎసిపి కె.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక భద్రతా నియమాలు ప్రతి దుకాణంలో పని చేసే స్థితిలో ఉన్నఅగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు లోబడిమాత్రమే బాణాస

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యతనివ్వాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్

గజ్వేల్ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందనరవీందర్ అన్నారు. గజ్వేల్ బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో రాష్ట్ర 70వ పాఠశాల క్రీడల ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రీడా టోర్నమెంట్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు శరీరం దృఢంగా తయారవుతుందని, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయస్థాయిలో గజ్వేల్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మర్కంటి భాగ్యలక్ష్మి కనకసేన, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని మహా సైకిల్ యాత్ర

మహా సైకిల్‌యాత్ర బృందాన్ని సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

మర్కుక్, నవంబరు 4 ప్రభాతవార్త : కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని ఆకాంక్షిస్తూ గోదావరిఖనికి చెందిన మాజీ కార్పొరేటర్ బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా సైకిల్‌యాత్ర బుధవారం మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్‌కు చేరుకుంది. మేడిగడ్డ నుంచి 15 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ యాత్ర 400 కిలోమీటర్లు సాగింది. కెసిఆర్ పాలనలో తెలంగాణ మళ్లీ సుభిక్షంగా మారాలని, రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలనే ఆకాంక్షతో యాత్ర చేపట్టినట్లు బృందం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా యాత్ర బృందానికి మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య, బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యలు ఘనంగా స్వాగతం తెలిపి శాలువాతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు రాణి మల్లేశం, భవాని బాలకిషన్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సాయిని మహేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, సామల ప్రవీణ్, భాస్కర్, కరుణాకర్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్‌గౌడ్, మహేష్, జగదీశ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు

మర్కుక్, నవంబరు 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని వరద రాజ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏఈ సుధీర్‌కు మాజీ సర్పంచ్ ప్రవీణ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని విద్యుత్ సమస్యలను ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై ఏఈ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్, బాలమణి, కనకయ్యగౌడ్, రాజు, రాములు, సుధాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌వి పార్టీ 8వ వార్డు కమిటీ నియామకం

నియామకం పత్రాలను అందిస్తున్న సంపత్‌రెడ్డి

సిద్ధిపేట రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి సమక్షంలో 8వ వార్డు మాజీ కౌన్సిలర్ వరాల కవితసురేష్, అడ్డగట్ట శేఖర్, పట్టణ కార్యదర్శి జంగిటి నరసింహులు, ప్రశాంత్‌నగర్ మాజీ ఎంపిటిసి గూడూరి రజినీకాంత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. 8వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా జి.వైభవ్, ఉపాధ్యక్షులుగా జె.రోహన్, ఎం.స్నేహిత్,ప్రధాన కార్యదర్శి విఖ్యాత్, కార్యదర్శులు ఎం.మనీష్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శేకర్, తేజ, ప్రచార కార్యదర్శి డి.వివేక్, విశాల్‌లను నియమించారు. సోషల్ మీడియా జి.కుషాల్, కార్యవర్గ సభ్యులుగా సన్నీ, బన్నీ, శేకర్‌లతో బిఆర్ఎస్‌వి నూతన కమిటీని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్ యాదవ్,వార్డు కమిటీల ఇన్‌చార్జిలు గరిపల్లి మహిపాల్‌గౌడ్, మెరుగు మాధవ్, బత్తుల అకాశ్, మైలారం వంశీ,లక్కి ప్రభాకర్,మహేష్‌లు పుల్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

సిద్ధిపేట అర్బన్, నవంబరు 4, ప్రభాతవార్త : పట్టణ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలను పెంచడంతోపాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప జేయడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషన్ తాటి మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా బుధవారం షాలో అక్విఫెర్ మేనేజ్‌మెంట్(ఎస్ఎఎం 2.0) కార్యక్రమం ద్వారా సిద్దిపేట పట్టణంలో భూగర్భ జలాల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ కోసం చేపట్టిన పనులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సునీతతో కలిసి ప్రాజెక్టు పనులను ప్రారంభించి మాట్లాడారు. వాతావరణ మార్పులు(ఎల్‌నినో) నేపథ్యం లో నీటి ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని...భవిష్యత్‌లో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆయోధ్యరెడ్డి, మున్సిపల్ డీఈ ప్రేరణపాండ, ఏఈ పృథ్వీ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అన్వేష్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణ పనులను ప్రారంభిస్తున్న మల్లికార్జున్‌గౌడ్

రోడ్డును బాగుచేయాలంటూ బిజెపి ధర్నా

గజ్వేల్ టౌన్, నవంబరు 4, ప్రభాతవార్త

గజ్వేల్-చేగుంట ప్రధాన రహదారిలో ధర్మారెడ్డి పల్లి గ్రామ సమీపంలో రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారీధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి ఎల్కంటి సురేష్, మండల అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్‌లు మాట్లాడుతూ గజ్వేల్‌నుంచి చేగుంటకు వెళ్లే ప్రధాన రహదారిలో ధర్మారెడ్డిపల్లి గ్రామ సమీపంలో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి సంవత్సరం గడుస్తున్నా సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపట్టకపోవడం విచారకరమన్నారు.ఈ రహదారిపై నిత్యం వందలాది మంది ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు వంజరి రాజు, దాతర్‌పల్లి సర్పంచ్ దివ్య రాజు, మండల ప్రధాన కార్యదర్శులు ఇప్ప స్వామి, బారు అరవింద్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, బీనమైన నరపభాకర్, శాతం స్వామి, మండల కార్యదర్శి కూర స్వామి, మండల కోశాధికారి పంజ బాలయ్య, నాయకులు



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

బోయిని సత్యం, రామస్వామి, శివప్రసాద్, నగేష్, శ్రీరామ్‌రాజు, బిజెవైఎం నాయకులు మహేష్‌చారి, సాయికిరణ్, అనిల్, సంతోష్, చందు, మండల నాయకులు కర్నాల గణేష్, నరేష్‌గౌడ్, కరుణాకర్, మణికంఠ, రాజు, మల్లేశం, మహేందర్, చింటు, మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

రాష్ట్రంలో పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే

బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. పేదలకు రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు అందించడం జరుగుతుందన్నారు. మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. 'పదివామేది.. పెత్తనమాయేనది నూతన ఎఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సంలో చైర్మన్‌గా ఎన్నికైన మహిళకు బదులుగా భర్త ముందుండి కార్యక్రమం నడిపించడం వివాదమైంది.కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్,సర్పంచ్ బొల్లం శ్రీధర్,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివారువెంకటాపూర్‌లో భూ రీసర్వే ప్రారంభం

శివారువెంకటాపూర్‌లో భూ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మర్కుక్, నవంబరు 4, ప్రభాతవార్త :

మండల పరిధిలోని శివారువెంకటా పూర్ గ్రామంలో భూ రీసర్వేను బుధవారం మరోసారి ప్రారంభించారు. గ్రామ స్తులు, రైతుల సహకారంతో రెవెన్యూ, సర్వే అధికారులు గ్రామ సరిహద్దు లను ఏర్పాటు చేసుకొని సర్వే కొనసాగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనకయ్య, ఆర్ఐ బాలయ్య, రెవెన్యూ, సర్వే అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

మంబాపూర్‌లో మోటార్ కేబుల్ వైర్ చోరీ

పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:

పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌గ్రామంలో మంగళవారంరాత్రి దొంగలు హల్చల్ సృష్టించారు. మంబాపూర్ గ్రామానికి చెందిన కురువ శ్రీనివాస్, ద్యావరి గోపాల్‌రెడ్డి, బల్ల రాములు తదితరులు ఎప్పటి మాదిరిగానే తమ వరి పొలాలకు నీరు పారబెట్టేందుకు వెళ్లి చూడగా, బోరు మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఈ సందర్భంగా కోట్‌పల్లి ఎఎంసి డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కూడా ఒకేరోజు సుమారు 40మంది రైతులకు చెందిన బోరు మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తు కెళ్లారని గుర్తుచేశారు. మళ్లీ మంగళవారంరాత్రి కూడా నలుగురు రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లను అపహరించుకుపోయారని తెలిపారు. పంటలు చేతికొచ్చే దశలో బోరు మోటార్ వైర్లను అపహరించుకపోవడం వల్ల పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున మంబాపూర్ గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, కేబుల్ వైర్ల దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

నవీన్ మిట్టల్‌కు వినతి పత్రం అందించిన సర్పంచ్ భద్రప్ప

మల్లన్నసాగర్ కట్టపైకి ర్యాంపు నిర్మించాలి : సర్పంచ్

కొండపాక, నవంబరు 4, ప్రభాతవార్త : మల్లన్న సాగర్‌నకట్టపైకి తిప్పారం శివారులో ర్యాంపు నిర్మాణం చేట్టేలా చర్యలు తీసుకొని తిప్పారం గ్రామ అభివృద్ధికి సహకరించాలని కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అకుల భద్రప్ప బుధవారం గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలసి వినతి పత్రం అందించి కోరారు. తిప్పారం శివారులో నిర్మిస్తున్న మల్లన్న సాగర్ రా వాటర్ పంప్‌హౌజ్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అయనకు సర్పంచ్ భద్రప్ప వినతి పత్రం అందించి మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మాణంలో తిప్పారం గ్రామస్తులు భూములు కొల్పోయి చాలా మంది రైతులు నష్టపోయారన్నారు. మా గ్రామం నుండి మల్లన్న సాగర్ కట్టపైకి ర్యాంపు నిర్మాణం చేపట్టినట్లయితే పర్యాటకులు వచ్చిపోతుండడంవల్ల మా గ్రామం కొంత వరకు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారితో అభివృద్ధి చెందుతుందని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. ర్యాంపు నిర్మాణం కోసం చర్యలు తీసుకొవాలని అయన కోరారు. సర్పంచ్ భద్రప్ప కోరిన దానికి నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈసాల నవీన్, వార్డు సభ్యులు కానుగంటి సురేష్ గౌడ్, తుడుం కనకరాజు, దాసరి బాబు, నేరేళ్ల చంద్రకళ, ముద్దాపూరం భారతమ్మ, నాయకులు కొరే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వం

బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త: రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మొబైల్ పోన్లకు సందేశాలు వస్తున్నప్పటికీ వాస్తవంగా ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని బుధవారం పేర్కొన్నారు.రైతు భరోసా నిధుల జమపై ప్రభుత్వం తక్షణమే సృష్టతనివ్వాలని రైతుల సందిగ్ధతకు తెరదించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శికి హరీష్ వర్ధన్‌కు సన్మానం

నర్సాపూర్, నవంబరు 4, ప్రభాతవార్త : ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హరీష్ వర్ధన్‌ముదిరాజ్‌ను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ వర్ధన్ కు శాలువా కప్పి, నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. హరీష్‌వర్ధన్ విద్యార్థి దశనుండే రాజకీయాల్లో క్రమ శిక్షణతో పనిచేస్తూ రాష్ట్ర స్థాయి పదవిని అందుకోవడం అభినందనీయమని రాజిరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, ఎన్ఎస్ యు ఐ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.హరీష్ వర్ధన్ మాట్లాడుతూ తనకు ప్రోత్సాహం అందించిన రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

హరీష్‌వర్ధన్‌ను సన్మానిస్తున్న ఆవుల రాజిరెడ్డి తదితరులు

షాద్‌నగర్‌కు డికె అరుణ చేసింది ఏమిటి..?

-మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ నిలదీత
-ఎంపి లేఖలు ఎక్కడ ?.. ప్రాసీడింగ్స్ చూపగలరా ?
-ఫొటోల రాజకీయం తప్ప షాద్‌నగర్‌కు ఎంపి అరుణ సాధించింది శూన్యం
-మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్

షాద్‌నగర్, నవంబరు 4, ప్రభాతవార్త:

షాద్‌నగర్ పట్టణంలో ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జినిర్మాణ ఘనత తమదేనంటూ బిజెపి నాయకులు ఎంపి డికె అరుణకు కృతజ్ఞతలు చెప్పడం కేవలం ప్రచారార్భాటమేనని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. అసలు ఈ ప్రాజెక్టు కోసం ఎంపిగా డికె అరుణ అధికారికంగా చేసినకృషి ఏంటో, ఎవరికి ప్రతిపాదనలు పంపారో, ఏ తేదీల్లో లేఖలురాశారో ప్రజలముందు ఆధారాలతో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. స్థానిక సీనియర్ కాంగ్రెస్‌నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బాబర్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ రైల్వేబ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిగా అధికారిక యంత్రాంగం ద్వారా చట్టబద్ధంగా జరుగుతోందని స్పష్టంచేశారు. భూసేకరణ కోసం ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్‌కు అధికారిక లేఖలు వెళ్లాయని, ఆపై కలెక్టర్ ద్వారా ఐఅండ్‌పిఆర్ కమిషనర్‌కు సమాచారం అందిందని తేదీలతో సహా సంబంధిత ప్రొసీడింగ్స్ పత్రాలను ఆయన మీడియాకు చూపించారు. ఈ క్రమంలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేలా, వారికి ఎంత పరిహారం (కాంపెన్సేషన్) అందించాలన్న విషయమై ఆర్డీవో కార్యాలయం ఆధ్వర్యంలో బాధితులతో ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహించారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పనుల్లో జాప్యంజరిగే అవకాశం ఉండటంతో, ప్రాజెక్టు ప్రాముఖ్యత దృష్ట్యా రైల్వే విభాగమే స్వయంగా 100 శాతం నిధులతో ఈ నిర్మాణాన్ని పూర్తిచేయాలని నిర్ణయించిందని బాబర్ వెల్లడించారు. స్థానిక ఎంపిగా ఉన్న డికె అరుణ మాత్రం ఢిల్లీకి వెళ్లి పార్టీపెద్దలను, కేంద్రమంత్రులను కలిసి మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పడం, ఫొటోలు దిగడం తప్ప నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఆమె చేసిందేమీలేదని మండిపడ్డారు. ప్రచారపిచ్చితో సంబంధంలేని పనులకు క్రెడిట్ కొట్టేయాలని చూడటం బిజెపి నాయకులకే చెల్లిందని ఎద్దేవాచేశారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందితిరుపతిరెడ్డి, మహబూబ్, రమేష్, చంద్రశేఖర్ గౌడ్, చందం నరసింహులు, జంగయ్యలతో పాటు డిప్యూటీసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చేర్యాల ఎఎంసి చైర్మన్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొమురవెల్లి, నవంబరు 4, ప్రభాతవార్త : రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు సమస్వయంతో పనిచేయాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని మర్రిముస్త్యాల, గౌరయపల్లి, కొమురవెల్లి, రాంసాగర్, ఐనాపూర్, గురువన్నపేట, కిష్టంపేట గ్రామాలలో బుధవారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దుతూ ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాలమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజ మల్లేష్, ఎపిఎంలు,సీసీలు, సీఏలు, వ్యవసాయ అధికారులు,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామైక్య సంఘాల భవనాలకు మరుగుదొడ్ల సౌకర్యం

ధూళిమిట్ట, నవంబరు 4, ప్రభాతవార్త : మండలంలోని బెక్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామైక్య సంఘాల భవనాలకు సూతనంగా మంజూరైన రెండు మరుగుదొడ్లను బుధవారం సర్పంచ్ రేణుక, ఎంపిఓ, మోహన్ ప్రారంభించారు. గ్రామైక్య సంఘాల భవనాల్లో మౌలిక వసతల కల్పనలో భాగంగా మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వీఓ అధ్యక్షులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ధూళిమిట్ట, నవంబరు 4, ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల మద్దూరులో సైబర్ నేరాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం కల్పించారు. ఎస్ఐ ఎం.డి.ఆసిఫ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు,నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై వివరించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీ, పాస్‌వర్డలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబరుకు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.

పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

బెజ్జంకి, నవంబరు 4, ప్రభాతవార్త: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన తప్పెట మమతకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నూతన గృహ నిర్మాణానికి బుధవారం సర్పంచ్ బైర మానస రాజేందర్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి భాగ్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాలనర్సు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

గజ్వేల్, నవంబరు 4, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గుండ్ల ప్రవళిక గత నెల 25వ తేదీన మణుగూరు నుండి భద్రాచలం వెళ్లే బస్సులో విధులు నిర్వహిస్తున్న సమయంలో టికెట్ ఛార్జి చిల్లర విషయంలో ప్రయాణీకురాలితో జరిగిన వివాదం కారణంగా కండక్టర్‌ను బస్సులో నుంచి కింద పడేసిన సంఘటన తెలిసిందే. పది రోజుల నుండి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందడంతో యావత్ ఆర్టీసీ కార్మిక లోకానికి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోలో టిడబ్ల్యూయు యూనియన్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్‌పి.రెడ్డి, డిపో అధ్యక్షుడు పిఆర్‌సి.రెడ్డి, కార్యదర్శి జె.నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ అంబదాస్, కోశాధికారి జయేందర్‌రెడ్డి, గ్యారేజ్ కార్యదర్శి ఎండి.గఫూర్ పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ కమిషనర్ సాయికుమార్

సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్

నర్సాపూర్ నవంబరు 4, ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్‌నగర్‌కాలనీ, 10వ వార్డులో నెలకొన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పదవ వార్డులో సమస్యలు పరిశీలించాలని వార్డు కౌన్సిలర్ బుల్లెట్ రాజు విజ్ఞప్తి మేరకు కమిషనర్ సాయికుమార్ సిబ్బందితో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలనీలోని ప్రధాన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలను పరిశీలించారు. ఈసందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.కాలనీలో డ

మాట్లాడుతున్న గుగులోత్ రాజునాయక్

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజునాయక్

అక్కన్నపేట, నవంబరు 4, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన తండాలను విస్మరిస్తోందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోత్ రాజు నాయక్ విమర్శించారు. నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సంద ర్భంగా హోతిరాం అంబానాయక్‌తండా, శ్రీరామ్‌తండా, సేవాలాల్‌మహారాజ్ తండా, చౌటకుంటతండాల్లో ఆయన పర్యటించి పార్టీ బలోపేతంపై నాయ కులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన సబ్‌ప్లాన్ కింద అక్కన్నపేట మండలం లోని తండాలకు లింకు రోడ్లు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం లేదని ఆరోపించారు. గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు, గిరిజన బంధు కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించడం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయలేదని విమర్శించారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇరుగు రమేష్, భూక్య వీరన్ననాయక్, భూక్య రాజునాయక్, బానోతు భాస్కర్‌నాయక్, బానోతు తిరుపతినాయక్, లునావత్ జుమ్లా, భీమా, బానోతు విజయ్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : సర్పంచ్

విద్యార్థులు మానస,పణయ్‌లను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

జోగిపేట, నవంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరచి గ్రామానికి పేరు తీసుకు రావాలని నేరెడిగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ అన్నారు. బుధవారం నేరెడిగుంట ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ప్రణయ్, మానసలకు సాయికిరణ్ శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులోనే కాకుండా క్రీడలపట్ల ఆసక్తిపెంచుకోవాలన్నారు. దీనివల్ల శారీరక ధారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కూడా పెరుగుతుందని ఆయన తెలిపారు.కాగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిస్తే ప్రణయ్, మానస లకు చెరో రూ. 10 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతి అందచేస్తానని సర్పంచ్ సాయికిరన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డుసభ్యులు బోయిని శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి పంటను పరిశీలించిన బిజెపి నేతలు

ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

నర్సాపూర్ రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త: మెదక్‌జిల్లా నర్సాపూర్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన రైతు మంజులకు చెందిన రెండు ఎకరాల వరి పంట ఎండిపోవడంతో ఆ రైతు తీవ్రంగా నష్టపోయారు. విష యం తెలుసుకున్న బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. పంట ఎండిపోవడంతో నష్ట పోయిన రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, బాధిత రైతుకు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పంటలు సాగు చేస్తున్నారని, ప్రకృతి పరిస్థితులు అను కూలించక పంటలు దెబ్బతింటే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు.సంబంధిత అధికారులు నష్టాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనావేసి, అర్హులైన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగేష్, మండల ఉపాధ్యక్షుడు సంజీవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దు

-ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబరు 4, ప్రభాతవార్త : విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మ హత్య చేసుకోవద్దని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం మర్కుక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన ఆరె చరణ్ అనే విద్యార్థి వర్గల్ బిసి వెల్ఫేర్ పాఠశాలలో 10వ తరగతి చదువు తుండగా, హాస్టల్‌లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి చేరుకొని విద్యార్థి ఆరె చరణ్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యం కల్పించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని కుటుంబసభ్యులకు శోకసముద్రాన్ని మిగల్చవద్దని కోరారు. విద్యార్థులకు ఏదైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు.

రైతులకు అధికారులు అండగా నిలవాలి

మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్

సదాశివపేట నవంబరు 4, ప్రభాతవార్త : వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు వ్యవసాయదారులకు అండగా ఉండాలని తెలంగాణ మంజీర రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ అన్నారు. బుధవా రం తెలంగాణా మంజీరా రైతు సమాఖ్య సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రోజురోజుకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికా రులు వ్యవసాయదారులకు మోసం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని. అధికారులు వ్యవసాయ దారులకు అండగా ఉండడం వదిలేసి వ్యాపారు లకు అండగా నిలుస్తున్నరు.అయితే అన్ని రంగాల అధికారులు వ్యవసాయ దారులకు అన్ని శాఖలలో అవినీతి మాయంగా ఉంటున్నాయి. ఇదే విదం గా ఉన్నట్లయితే చర్యలు తప్పవని సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలంగాణ మంజీరా రైతు సమైక్య నాయకులు. వెంకటరావు, మహేష్, జ్ఞానోభా, నారాయణరెడ్డి పాల్గొన్నారు

మాట్లాడుతున్న మంజీరా రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్

రైతుల సమక్షంలోనే సమగ్ర భూసర్వే

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 4, ప్రభాతవార్త:

రైతుల సమక్షంలోనే సమగ్ర భూసర్వే జరుగు తుందని, ఏడాదిలోపే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అంగు ళం సమగ్ర భూసర్వే పూర్తికానున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల (ఉమ్మడి జిల్లాల) భూ సమగ్రసర్వే, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై మంత్రి డి.శ్రీధర్‌బాబు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానంగా రైతుల ప్రయోజనాల కోసమే భూముల రీసర్వే చేపడుతున్నామని, రైతుల భూసమస్యల పరిష్కా రానికి వారి సమక్షంలోనే రీసర్వే జరగాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే జరిగే గ్రామా లను ప్రతి రోజు తహసీల్దార్లు పర్యటించాలని ఆర్‌డిఒ, అదనపు కలెక్టర్‌లు, కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, కనీనం వారానికి ఓసారి రీసర్వే జరిగే గ్రామాలకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. భూయజమానులకు పూర్తి భద్రతతో కూడిన వివాదరహిత భూములను అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో వారి భూమికి సంబంధించి సమగ్ర భద్రతతో కూడిన రికార్డులు, పాస్‌బుక్కులు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూరీసర్వే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, చట్టంలో నిర్దేశించిన విధంగా తొలుత రాష్ట్రంలోని జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో మొదటి విడతగా రీసర్వేను వేగవంతంచేయాలన్నారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సమీక్షలు హైదరాబాద్‌లో నిర్వహిం చామని, ఇక జిల్లాలవారీగా సమీక్షలు నిర్వ హిస్తు న్నట్లు స్థానిక ప్రజాప్రతినిధుల, ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండలస్థాయి అధికారుల జాబితా నుంచి యాదృచ్ఛికంగా అధికారులను ఎంపికచేసి ఆయా మండలాల్లో సర్వేకు సంబంధించిన అంశాలు, పెండింగ్ దరఖాస్తులు, ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలు, క్షేత్రస్థాయిలో ఎదురువు తున్న ఇబ్బందులపై నేరుగా చర్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమస్యలను దాచిపెట్టకుండా స్పష్టంగా తెలియజేస్తే అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని భరోసా కల్పించారు. ప్రజా సమస్య లను నిజాయితీగా పరిష్కరిస్తూ బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులను ప్రభుత్వం అభినందిస్తుంద న్నారు. సమస్యలను తప్పుదోవ పట్టించే లేదా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై అదేస్థాయిలో తక్షణచర్యలు ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చ రించారు. దాదాపు 125ఏళ్ల క్రితం జరిగిన సర్వే తరువాత రాష్ట్రంలో మరోసారి ఇంత విస్తృతస్థాయిలో సమగ్ర భూసర్వే జరుగు తుందన్నారు. ఈ సర్వే ద్వారా కేవలం భూముల కొలతలకు మాత్రమే పరి మితం కాకుండా, సర్వే నెంబర్లు ఒక చోట ఉండటం, భూముల వాస్తవ స్వాధీనస్థితి మరోచోట ఉండటం వంటి సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల భూముల మధ్య సరిహద్దు వివాదాలు, పట్టాభూములకు సంబంధించిన సమ స్యలు, భూముల హద్దులపై నెలకొన్న వివాదాలు వంటి అంశాలను కూడా సమగ్ర సర్వే ద్వారా గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. 22ఎకు సంబంధించి ఇప్పటి వరకు ఇచ్చిన జిఒలు, మెమోలతో కవర్ కాని అంశాలు ఏమైనా ఉంటే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్వ హిస్తున్న భూసర్వేపై ఎంపి, పలువురు ఎమ్మెల్యేలు తమ అభిప్రా యాలను తెలియజేశారు. ఈ సమావేశంలో వారితో పాటు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, మనోహర్‌రెడ్డి, అరికేపూడి గాంధీ, బండారు లక్ష్మారెడ్డి, వీర్లపల్లి శంకర్, మర్రి రాజ శేఖర్‌రెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ మూడు జిల్లాల కలెక్టర్లు మనుచౌదరి, నారాయణరెడ్డి, దీపక్‌తివారి, జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎండిన వంటలను పరిశీలిస్తున్న వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ తదితరులు

ఎండిపోయిన పంటను పరిశీలించిన బిజెపి నాయకులు

నర్సాపూర్ నవంబరు 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ సరఫరా సక్రమంగా లేక పంటలన్నీ ఎండిపోయి రైతులు విలవిలలాడుతున్నారు ఈ నేపథ్యంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వోల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా నర్సాపూర్ మండలంలోని నాగులాపల్లి గ్రామం లో రైతు మంజులకు చెందిన రెండు ఎకరాల పంట ఎండిపోయిన విషయం తెలియగానే బీజేపీ నాయకులు ఆ గ్రామానికి వెళ్లి పంట పొలాన్ని పరిశీలం చారు. ఈ సందర్భంగా వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఎండిపో యిన పంటల కు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్,మండల అధ్యక్షుడు నాగేష్, మండల ఉపాధ్యక్షుడు సంజీవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, పార్టీ నాయకులు, నాగులాపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు..

నత్నయపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ నాయకులు తదితరులు

నర్సాపూర్ నవంబరు 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని నత్నయపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్, కాగజ్ మద్దూర్ మాజీ సర్పంచ్ శివ కుమార్ తో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షుడు నీలి నాగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్న నేపథ్యంలో మధ్య దళారీలకు అమ్ముకుండా కేంద్రాల్లోనే అమ్ముకోవాలని కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

-బంగారం, వెండి,మోటారు బైక్ స్వాధీనం

వివరాలు తెలుపుతునన పోలీసులు

న్యాల్‌కల్, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లి గ్రామంలో సెప్టెంబర్ 20న బస్వరాజ్ ఇంట్లో దొంగతనం చేసిన ముగ్గురు నిందితులను బుధవారం హద్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ దోమ సుజిత్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సెప్టెంబర్ 20న మల్లి గ్రామంలో బస్వరాజ్ ఇంట్లో చోరి (ఒక జత బంగారు కమ్మలు, మ్యాట్నీలు, మూడు చేతి ఉంగరాలు, రెండు జతల వెండి పట్ట గొలుసులు, రెండు కడియాలు, 60వేల రూపాయల నగదు) జరుగగా అదే నెల 21న గ్రామానికి చెందిన అవుటి బసప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. బుధవారం మల్లి గ్రామ శివారులో వాహనాలను తనఖీ చేస్తున్న తరుణంలో అటుగా మోటరు సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్న ముగ్గురు (యాకత్‌పూర్ పవన్, మొల్లవాలె ఎండి హుస్సేన్, హమారాబాద్ గుండప్ప)లు పోలీసులను చూసి పరారవుతుండగా పోలీసులు వెంటపడి పట్టుకుని విచారించగా దొంగతనం చేసింది తామే అని ఈ రోజు దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను అమ్మేందుకు కర్ణాటకలోని బీదర్ పట్టణానికి వెళుతున్నట్లు ఒప్పుకున్నారన్నారు. నిందితుల నుంచి ఆభరణాలు, నగదు, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ దోమ సుజిత్ పేర్కొన్నారు.

వ్రతాల నిర్వహణపై అర్చకుల ప్రకటన

షాద్‌నగర్ నవంబరు 4 ప్రభాతవారన : దీపావళిపండుగ, కేదారేశ్వరవ్రతాల నిర్వహణకు సంబంధించి భక్తులకు షాద్ నగర్ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు, ప్రముఖ అర్చక పురోహితులు రవిశర్మ ముఖ్యసూచనలు చేశారు. ఈ నెల 8వ తేదీన దీపావళిపండుగ సం దర్భంగా ఉదయం 4గంటల నుంచి మంగళహారతులు ప్రారంభమవుతాయని, అదేరోజు సాయంత్రం ధనలక్ష్మి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అమావాస్యసాయంత్రం నోములునో చుకునే భక్తులు కేదారేశ్వరవ్రతాన్ని ఆచరించవచ్చని సూచించారు.

శెట్టిపల్లి కలాన్ రీ సర్వేలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఎండి హైమద్ పాషా

శెట్టిపల్లి కలాన్ అటవీ భూముల రీ సర్వే పాల్గొన్న ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఎండి హైమద్ పాషా

వెల్దుర్తి, నవంబరు 4, ప్రభాతవార్త

మండలంలోని శెట్టిపల్లి కలా న్ గ్రామంలో బుధవారం అటవీ భూముల రీ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఎండి హైమద్ పాషా. స్థానిక ఎమ్మార్వో విజయలక్షి ్మ. తుపాకు ఫారెస్ట్ అధికారులు. రెవెన్యూ అధికారులు. రైతులు కలిసి రిసర్వ్ నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులతో కలిసి ఫారెస్ట్ బౌండరీలను పరిశీలించి హద్దులను నిర్ధారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతులతో మాట్లాడారు. ఇట్టి రిసర్వే లో తాసిల్దార్ విజయలక్షి ్మ ప్రతిరోజు సందర్శించి రైతులతో మాట్లాడడం జరుగుతుందన్నారు.

రైస్ మిల్లులపై విజిలెన్స్ మెరుపుదాడులు

ఇబ్రహీంపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త:

రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంపై విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు కొరడా ఝుళిపించారు. విజిలెన్స్ ఎస్పి రామ్‌కుమార్ ఆధ్వర్యంలో మూడు బృందాలు మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లోని రైస్‌మిల్లులపై రెండోరోజు మెరుపుదాడులు నిర్వహించాయి. మంచాల మండలంలోని రాఘవేంద్ర రైస్ మిల్లులో 150 క్వింటాళ్ల పిడిఎస్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఉప్పరి గూడలోని గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్‌లోనూ రేషన్‌బియ్యం పట్టుబడినట్లు అధికా రులు తెలిపారు. మంచాల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఉన్న రాఘవేంద్ర రైస్‌మిల్లులో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి 19 రకాల బ్రాండ్ల పేర్లతో కొత్త సంచుల్లో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మిల్లుకు సమీపంలోని మరో మూడు ప్రైవేటు షెడ్లలో తనిఖీలు చేయగా 50కిలోల సామర్థ్యం కలిగిన 92 బస్తాల రేషన్‌బియ్యం లభించింది. ధాన్యం కొనుగోలుకేంద్రాలకు సంబంధించిన 200కుపైగా గన్నీ బ్యాగులను కూడా గుర్తించారు. వాటికి సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేయాలని ఎస్పి ఆదేశించారు. మిల్లును సీజ్‌చేయడంతోపాటు క్రిమినల్ చర్య లు తీసుకోవాలని డిఎస్ఒ వనజాతకు సూచించారు. రాఘవేంద్ర రైస్‌మిల్లుకు లైసెన్స్ లేదని, కాలుష్యనియంత్రణ మండలి అనుమతులు కూడా తీసుకోలేదని విజిలెన్స్ ఎస్పి రామ్‌కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన ఆధారాలు, పత్రాలు లభించలేదన్నారు. కొత్త సంచుల్లో రేషన్ బియ్యం నింపి విక్రయిస్తున్నట్లు గుర్తించామని, వినియోగదారులు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. విజిలెన్స్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్రమ బియ్యం నిల్వలు, రీసైక్లింగ్ వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు అధికారులు విచారణ చేపట్టారు.

మంబాపూర్‌లో మోటార్ కేబుల్ వైర్ చోరీ

పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:

పెద్దేముల్‌మండలంలోని మంబాపూర్‌గ్రామంలో మంగళవారంరాత్రి దొంగలు హల్చల్ సృష్టించారు. మంబాపూర్ గ్రామానికి చెందిన కురువ శ్రీనివాస్, ద్యావరి గోపాల్‌రెడ్డి, బల్ల రాములు తదితరులు ఎప్పటి మాదిరిగానే తమ వరి పొలాలకు నీరు పారబెట్టేందుకు వెళ్లి చూడగా, బోరు మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఈ సందర్భంగా కోట్‌పల్లి ఎఎంసి డైరెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కూడా ఒకేరోజు సుమారు 40మంది రైతులకు చెందిన బోరు మోటార్ల కేబుల్ వైర్లను ఎత్తు కెళ్లారని గుర్తుచేశారు. మళ్లీ మంగళవారంరాత్రి కూడా నలుగురు రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లను అపహరించుకుపోయారని తెలిపారు. పంటలు చేతికొచ్చే దశలో బోరు మోటార్ వైర్లను అపహరించుకపోవడం వల్ల పంటలకు నీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున మంబాపూర్ గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, కేబుల్ వైర్ల దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

సిఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి..

వికారాబాద్/కోడంగల్, నవంబరు 4, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈనెల 7,8,9 తేదీల్లో కొడంగల్ నియో జకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్ర మత్తమైంది. ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగసభ, రైతుమేళా, వివి ధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లుచేపట్టాలని జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం కొడంగల్‌లోని కడా కార్యా లయంలో జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షాసమా వేశంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాపింగ్, పార్కింగ్ ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధుల కేటాయింపుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా ఎస్పి సమగ్రంగా దిశానిర్దేశంచేశారు. ముఖ్యమంత్రి పర్యటించేప్రాంతాలు, బహిరంగ సభాప్రాంగణం, రైతుమేళా నిర్వహిం చే ప్రదేశాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ పాయింట్లను మ్యాపింగ్ ద్వారా వివరించారు. ప్రతి పోలీసు అధికారి కేటాయించిన ప్రాంతం, విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి, సమన్వయ లోపానికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సభాప్రాం గణం, రైతుమేళా పరిసర ప్రాంతాల్లో నిరంతరనిఘా ఏర్పాటుచేసి అవ సరమైన చోట పోలీసుబలగాలను మోహరించాలని సూచించారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

ఝరాసంగం, నవంబరు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీలెపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామాజికవేత్త, ఇండస్ యూనివర్సల్ పాఠశాల వ్యవస్థాపకులు ఆర్.లింగారెడ్డి అందచేశారు. భవి ష్యత్తులో పేద విద్యార్థులకు అండగా ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లింగారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు అఫీస్ పటేల్, నాయకులు కె.మైపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కె.భూపతిరెడ్డి,కుతుబ్దీన్, ఆరిఫ్, సద్దాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టపాకాలయల దుకాణాలకు దరఖాస్తులు చేసుకోండి

జోగిపేట, నవంబరు 4,ప్రభాతవార్త: అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేయదలుచుకున్నవారు గురు వారం మధ్యాహ్నం వరకు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసు కోవాలని కమిషనర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తరువాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోమని ఆయన తెలిపారు. అలాగే రేపు సాయంత్రమే లాటరీ పద్ధతి ద్వారా దుకాణాలకు స్థలాన్ని కేటాయించ నున్నట్లు ఆయన వివరించారు.

రెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్ రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త : నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, సర్పంచ్ పద్మా వతి అశోక్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరపొందాలని సూచించారు. సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్